




















ఆర్టీసీ ప్రయాణికులకు దసరా కానుక

సంతోష్‌నగర్: బతుకమ్మ, దసరా ఉత్సవాల నేపథ్యంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హైదరాబాద్ రీజియన్ లక్కీ డీప్ స్కీమ్‌ను ప్రవేశపెట్టినట్లు హయత్‌నగర్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సుచరిత తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ స్కీమ్‌ను ఉప్పల్ రోడ్లు, హయత్‌నగర్ బస్టాండ్, మిధాని బస్టాండ్, ఇబ్రహీంపట్నం బస్టాండ్ తదితర ప్రాంతాల్లో ఈ నెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. బస్సుల్లో ప్రయాణం పూర్తి చేసుకున్న వారు టికెట్ వెనుక భాగంలో పేరు, ఫోన్ నంబర్ మహిళలు, పురుషులు వేర్వేరుగా ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌లో వేయాలన్నారు. ప్రతి రీజియన్ నుంచి ఐదుగురు మహిళలు, ఐదుగురు పురుషుల చొప్పున మొత్తం 110 మందికి ఒక్కొక్కరికి రూ.9,900 నగదు బహుమతులను అందించనున్నామన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

O.A. No. 16 of 2023

HDFC Bank Ltd., ...Applicant
AND
Avvaru Designs & Others ...Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. **Mr.Avvaru Designs,** Rep by its Proprietor, H. No. 8-3-315/31, Ground Floor, maruthi Nagar, Yellareddy Guda, Hyderabad, Telangana-500016. Mobile No. 9849578975
2. **Swathi Avvaru,** D/o. Hanumantha Rao Gunti Age:38 Years, Occ: Business, R/o. 98/2RT, S.R. Nagar, Hyderabad, Telangana-500038. Mobile No.: 9291396139.
3. **Ravichandra Avvaru,** S/o. Musalaiah Avvaru, Age: 44 Years, Occ: Business, R/o. 98/2RT, SR Nagar, Hyderabad, Telangana-500038. Mobile: 9849578975.
4. **Adilakshmi Avvaru,** D/o. Venkateshwarlu, Thiruveedula, Age: 58 Years, Occ: Business, H. No. 23-7-2? 1, Avvan, Van Street, Ramakrishnapuram, Chirala, Andhra Pradesh-523155. Mobile No. 9247578555.

...Defendant

Please take the summons in the above **O. A. No. 16/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 78,06,491.35/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Sakshi"** Telugu Daily and posted the matter in 30-11-2023.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
- i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
- ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
- iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
- iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
- v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **30.11.2023 at 10.30 a.m** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the **10th day of October, 2023.**

(By order of the Court)

Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad

LIC HFL — LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
304, 3వ అంతస్తు, మైత్రివనం, అమీర్‌పేట, హైదరాబాద్ - 500038

సవరణ / మార్పుచేర్పులు

శ్రీ వెంకటరమణ కత్తుల యొక్క లోన్ A/c: 710500001584, రిజర్వు ధర:- రూ. 49,08,000/-, అకౌంట్ నంబర్:- HFLESEHYSE01584, IFSC కోడ్:- UTIB0CCH274, ఆస్తి ఐడి:- SEHYSE01584 కు సంబంధించి 14.10.2023 తేదీన ద టైమ్స్ ఆఫ్ ఇండియా మరియు సాక్షి దినపత్రికలలో ప్రచురితమైన వేలం ప్రకటనకు నిర్దేశముతో ఫ్లాట్ యొక్క ఉత్తరం మరియు పశ్చిమం సరిహద్దులలో వ్యత్యాసం గుర్తించబడిందని మరియు సేల్‌డీడ్‌లో టైపోగ్రాఫికల్ పొరపాటుగా అపాదించడమైనదని తెలియజేయడమైనది. కావున, సేల్‌డీడ్, సైట్ ప్లాన్ మరియు భౌతిక స్వాధీనం చేసుకునే సమయంలో వాస్తవిక సరిహద్దులు మీ సమాచారం కోసం దిగువ తెలియజేయబడినవి.

దిశ	సేల్‌డీడ్‌లోని షెడ్యూలు బి ప్రకారం	సేల్‌డీడ్ ఏ అనుబంధ సైట్ ప్లాన్ ప్రకారం	భౌతిక స్వాధీనం చేసుకునే సమయంలో వాస్తవిక సరిహద్దులు
ఉత్తరం	కారిడార్	ఖాళీ	ఖాళీ
దక్షిణం	ఖాళీ	ఖాళీ	ఖాళీ
తూర్పు	ఖాళీ	ఖాళీ	ఖాళీ
పశ్చిమం	ఖాళీ	కారిడార్	కారిడార్

సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలా అక్కడ ఏముంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడుచున్నదని గమనించగలరు.

తేది: 21.10.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Canara Bank — రీజినల్ ఆఫీస్ I, హైదరాబాద్
A Government of India Undertaking — Syndicate
మొబైల్: 9440905223, ల్యాండ్‌లైన్: 040 23311943
ఇ-మెయిల్: rohyd1rec@canarabank.com

అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

[illegible]

ఇ-వేలం తేది మరియు సమయం: 30/11/2023 ఉ.11:30 గం. నుండి మ.12:30 గం.

[illegible]

రిజర్వు ధర: రూ.1,73,00,000/- బయానా: రూ.17,30,000/- బిడ్ గుణకాలు: రూ.1,00,000/-

[illegible]

సేల్‌డీడ్ ప్రకారం స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ

[illegible]

రిజర్వు ధర: రూ.67,10,000/- బయానా: రూ.6,71,000/- బిడ్ గుణకాలు: రూ.50,000/-

[illegible]

తేది: 20.10.2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II, 1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD

O. A No. 357 OF 2023

Summons under sub-section (4) of section 19 of the Act, read with Sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Between:Bank Of India, Khairatabad Branch ...APPLICANT
And
1.M/S Padmavathi Waddera Labour Contractor Co-Operative Society Limited,
2. Sri. Shivarathri Somaiah ...DEFENDANTS

To
M/S Padmavathi Waddera Labour Contractor Co-Operative Society Limited,Represented by its President Sri Shivarathri Somaiah,Reg.Off. H.No. 13-6-251/5/66/C, Tulja Bhavani Nagar, Karwarn,Hyderabad-500067. ...DEFENDANT NO.1

Sri. Shivarathri Somaiah,S/o. Veeraiah Shivarathri, H.No.13-6-251/5/66/C,Tulja Bhavani Nagar, Karwarn,Hyderabad-500067. ...DEFENDANT NO.2

SUMMONS BY PAPER PUBLICATION

WHEREAS, OA/357/2023 was listed before Hon'ble presiding Officer Registrar on 11/10/2023.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section I9(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.3138850/- (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, You, the defendants are directed as under :-

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application,pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and lor other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal'

(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in such assets.

you are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on30/11/2023 at 10:30 A-M. failing which the application shall be heard and decided in your absence.

Give under my hand and seal of the Tribunal on this the 17th day of October, 2023.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL - II, HYDERABAD

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II, 1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD

O. A No. 358 OF 2023

Summons under sub-section (4) of section 19 of the Act, read with Sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Between:Bank Of India,Khairatabad Branch ...APPLICANT
And
1. Sri Ananthula Mahesh.
2. Sri Surapu Reddy Madhusudhan Reddy ...DEFENDANTS

To
1. Sri Surapu Reddy Madhusudhan Reddy,S/o. Sri Sarapu Reddy Sunki Reddy,R/o.H.No.14-20-677/213,Balanagar, Vivekanand Nagar,Medchal, Hyderabad, Telangana- 500018. ...DEFENDANT NO.2

SUMMONS BY PAPER PUBLICATION

WHEREAS, OA/358/2023 was listed before Hon'ble presiding Officer Registrar on 11/10/2023.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section I9(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 5212329/- (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, You, the defendants are directed as under :-

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(III) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(Iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and lor other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal'

(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in such assets.

you are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 30/11/2023 at 10:30 A-M. failing which the application shall be heard and decided in your absence'

Give under my hand and seal of the Tribunal on this the 17th day of October, 2023.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL - II, HYDERABAD

THE AGRICULTURAL DIRECTORATE EMPLOYEES COOPERATIVE CREDIT SOCIETY LTD.,
Regd.No.TAB-1351. Abids, Hyderabad-500001

ELECTION NOTICE

All the members of the Agricultural Directorate Employees Cooperative Credit Society Ltd., Regd.No.TAB-1351, Abids, Hyderabad are hereby informed that the Elections to the (9) Posts of Managing committee members of the society scheduled to be held on 04-11-2023 from 09.30 AM to 03.00 PM. The following is the detailed Election Schedule.

DETAILED PROGRAMME

DATE	TIME	PROGRAMME	PLACE
26.10.2023 27.10.2023 28.10.2023	11.00 A.M. To 3.00 P.M	Filing of Nominations for the posts of (9) Managing Committee Members	O/o.The Agricultural Directorate Employees Cooperative Credit Society Ltd., Abids, Hyderabad-500001
29.10.2023	11.00 A.M. To 3.00 P.M	Scrutiny of Nominations and publication of valid list of nominations	O/o.The Agricultural Directorate Employees Cooperative Credit Society Ltd., Abids, Hyderabad-500001
30.10.2023	11.00 A.M. To 5.00 P.M	Withdrawal of nominations and publications of final list of valid nominations and allotment of symbols	O/o.The Agricultural Directorate Employees Cooperative Credit Society Ltd., Abids, Hyderabad-500001
04.11.2023	09.30 A.M. to To 3.00 P.M	Polling	Premises of Directorate of Agriculture Dept.,Abids, Hyderabad-01
	3.30 PM Onwards	Counting of votes and Declaration of Results	

Note : For Further Details please contact Election Officer. Ph :9985318450
Date : 18.10.2023

Sd/-
T.Vishnu Vardhan Reddy
Assistant Registrar / Election Officer

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLES FOR SALE

- టాటా 2518, 2020/2021 మోడల్ ఎసి కంటెయినర్ లారీలు అమ్మబడును. సంప్రదించండి. ఫోన్: 93921 21613 / 93462 22352 [B-786410]
- TS05UC7260 Ashok LEYLAND DOST RLS BS IV/2018, TS08JM1908 SUZUKI GIXXER/2022 [HA-724]

Real Estate

COMMERCIAL SALE

- Financial Dist 25,000Sft Leased Space for Sale 6% Return A Grade Building Fully Furnished must See! Loan Available Value for money Call: 9966557533 [H-193230]

FLAT FOR SALE

- Affordable 2BHK Flats Near India's Largest BIO-TECH HUB, Genome Valley/ Great Investment For Rent Possession 6 Months Call: 7981538452 [H-193229]
- 2 BHK Flats for Sale Shankarpally, Hyderabad. Below 40 Lacs with Bank Loan Available for More Details. Ph : 80193 35262 [V-2200]

HOUSE FOR SALE

- Opp Jamai Osmania Rly Stn, Lalitha Nagar, 30 Sec Walk To Stn, 410 Yds N/E/F, 2 Sides Rd, 2 Floors Old House, Can Divide 2 Plots, 100% Vasthu, 4car Parks, 1 Lac p yard Fixed, Ph: 9948097719, 9848571719 [HA-3409]
- Independent House for sale, G+1+ Pent House (East & South Corner) in 232Sq.yds in Maheswari Nagar, Bharat Nagar Colony (Moosapet) is for sale, 3.5Cr. Negotiable. Pls Contact: 7893118909 [H-189429]

LAND FOR SALE

- RS: 6500 గజం 400 గజాల ప్లాటు రెండు వైపుల రోడ్స్‌తో కార్నర్ & పార్క్ ప్రక్కన @మన్‌సాన్‌పల్లి క్రాస్‌రోడ్ DTCP ఫైనల్ అప్రూవల్ Ph: 9966521191 [H-788393]

PLOT FOR SALE

- షాద్‌నగర్ హైవే, శ్రీశైలంహైవేలో DTCP వెంచర్లో Open Plots కలవు, అన్ని డెవలప్‌మెంట్స్‌తో @ 8000/- to 15000/- వరకు. సంప్ర : 9949695027 [H-193320]
- శ్రీశైలం హైవే ఆమనగల్ దగ్గరలో అతి తక్కువ ధరకే Open Plots కే.గజం1399/- రియల్‌ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు ఆసక్తి కలవారు సంప్ర. Sly 20K. Dhana రియల్ ఎస్టేట్ Ph: 7799266772 [HA-11800]
- దసరా ఆఫర్‌లో: 605గజాల ప్లాట్ 3.5 Lakhs, రిజి॥ Rs.10K Extra, 30 శ్రీ గంధం చెట్లతో ప్లాట్. 12సం॥లలో కోటికి పైన ఆదాయం, Kangti, నారాయణఖేడ్. Ph: 9182970057 [H-781296]
- కంపెని డైరెక్ట్ సేల్ (బెస్ట్ ప్రైస్) 14 బ్యాలన్స్ HMDA ఫైనల్ అప్రూవల్ ప్లాట్లు 150-800 Sq. @ BB నగర్ టౌన్, 100' సిటీ బస్సు రోడ్డు ఫేసింగ్ M/r మెట్రో, AIIMS, ఫోన్ : 9949912266 [HA 10836]
- లాంచింగ్ ఆఫర్ 121 చ॥గ॥ల ప్లాట్ కేవలం 3,63,000/- రూ॥లు మాత్రమే 8 మహాగణి, 2 జామ మొక్కలతో, యాదగిరిగుట్ట నెమిలి దగ్గరలో సంప్ర: 9000008168 [H-793508]

- Plots for Sale Commercial at Residential Badangpet, Nadergul Consultancy Charges 2% Call: 9676965176 [H-793418]
- Mumbai Highway Facing, DTCP & RERA Approved, Residential Villa Plots @ Sadashivpet, Clear Title, Resale Assurance, Agents welcome Cont: 9381832150 [HA-755]
- Manikonda Panchavati Colony Semi-Commercial 400 Sq. Yards N/F Plot & 300 Sq. Yards Residential East & South Corner Plot for Sale. Contact : (9AM - 10PM) Ph: 9246546336 [HA-4272]

SHOP FOR SALE

- సికింద్రాబాద్ స్టేషన్ రేతిఫైల్ బస్టాప్ ఎదురుగా 2500చ॥ అడుగుల షాప్ అమ్మకం లేదా రెంట్‌కు కలదు. ఉడిపి టిఫిన్ సెంటర్‌కు అనుకూలం కాల్: 9000856222, 8885870000 [HA-11799]

Services

BUSINESS SERVICE

- మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788377]

BUSINESS OFFER

- ఇంటి నుండి 100 రకాల ఉత్పత్తులతో రోజు సంపాదన. LED's, TV's, AC's, Mobiles కొత్తవి కొన/అమ్మబడును. EMI, Credit Cardలో బ్యాలెన్స్ ఉన్నవారికి Spot పర్సనల్/ బిజినెస్ ఫైనాన్స్ సలహాలకై సంప్ర: 9100729447 [HA-3414]

OLD AGE HOME

- శ్రీరామ ఓల్డ్ ఏజ్‌హోమ్ & హోమ్ కేర్ సర్వీసెస్ పక్షవాతంతో మంచాన వున్న ముసలివారికి, పేషెంట్లను మా హోమ్‌లో చేర్చుకోబడును 24గం. మీఇంటి వద్దనే ఉండి సేవ చేయుటకు (కేర్ టేకర్) స్త్రీ/పు॥ లను పంపబడును. 8019779801, 9493725800 [HA-550]

SECOND SALES

- LED TV, ఫ్రిడ్జ్, AC, ఫర్నిచర్ Cash or EMI & Credit Card పై ఇవ్వబడును. పొలము, ప్లాటు, ఇల్లు, కారు, బైక్ కొనబడును/ అమ్మబడును. బంగారం విడిపించబడును. Ph: 7799911759 [HA-2849]

CHANGE OF NAME

- I, T.Praveena W/o. J.Jayabharath Reddy R/o. H.No. C-59, Huda Colony, Saroomagar, Ranga Reddy District -500035. T.S. has Changed my name as JAMMIDI PRAVEENA REDDY for all records. [HA-95360]
- I, Pampari Sai Prasad S/o. Pampari Murali Gopal R/o. 1-5-84 Ganga Puthra Colony Old Alwal Secunderabad, Hyderabad-500010 have Changed my name to P.M. SAI PRASAD for all purposes. [HA-9189]

LOST

- I, P Jyothi, W/o. P Yoganand, H.No.5-12-69/A, Mangapuram, H.B.Colony, Moula-Ali, Hyd-500040, T.S. I lost my Original Sale Deed Regarding Plot No.109, Sy.No. 124, extent 100 Sq.yards Situated at Cherlapally, Medchal-Malkajgiri Vide Sale Doct. No.555/2011, Dt: 28-01-2011 Regd. at S.R.O. Uppal as Well as link Sale Deed Doct. No.12175/2003 while Travelling at ECIL X Roads. If Any Found Please Call: 9347346081 [H-793475]

Wanted

- లాండ్రీ సర్వీస్‌లో ఇస్త్రీ / Ironing చేయుటకు మనుషులు కావలెను. టిఫిన్ + మధ్యాహ్న భోజనం + జీతం- 21,000/- ఫోన్ : 8897754655 [H-189613]
- ప్రముఖ సెక్యూరిటీ కంపెనీలో దిల్‌సుఖ్‌నగర్ నందు మేనేజర్స్ మరియు ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. Ph: 6281854047 [H-793472]
- ఆర్ సి రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో అకౌంటెంట్‌గా పనిచేయుటకు లేడీస్ కావలెను. వ॥ 25 to 35 సం॥ మా అన్ని బ్రాంచులలో కావలెను. శని, ఆదివారం ఇంటర్వ్యూ: Timing :10AM to 5PM ఉప్పల్, Ph: D.Srihari. 8885375399/Babu: 9059862364 [H-788834]
- వంట మనిషి(మగవారు) రెడ్డి హాస్టల్, అబిడ్స్, హైదరాబాద్ మెస్‌లో పనిచేయుటకు కావలెను. ఫోన్: 040-24753561, Email: rbvrres_1918@yahoo.co.in [HA-154]
- ప్రముఖ రియల్ ఎస్టేట్ కం., మార్కెటింగ్ చేయుటకు రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులు, ఇన్సూరెన్సు ఏజెంట్స్ అన్ని కేటగిరీస్. మంచి కమీషన్ ఉచిత శిక్షణ & సపోర్ట్. Ph: 7036332956 [H-95351]
- KPHBలో స్త్రీ/పు సెక్యూరిటీ గార్డ్స్: 15,000/- సెక్యూపర్ వైజర్స్: 20,000/- భాజాగూడలో లేడీ హౌస్ కీపింగ్-13,000/- ESI/PF, Q: 10th-డిగ్రీ Ph: 9963077722/ 9885657755 [H-793417]
- రామకృష్ణ గ్రూపు (AP NO-1) VJA, HYD. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్స్ కావలెను, భోజనం+వసతి+జీతం:15-21 వేలు. ఏజెంట్లకు 5వేలు కమీషన్☎92814 52828,92814 52833 [B-1068147]
- We are Hiring HR Recruiters Qly. MBA(HR)/any Graduation, Salary: 25K-30K, Bike Must @Miyapur Ph: 9032200034 [HA-31131]
- Waves Water Purifiers Requires Service Technicians & Sales Executives for Field Work, Fixed Sal + inc + Allowances + PF+ ESI Ph: 040 27892388/ 2011/ 6281547216 [H-793416]
- Dhurya Forex PVT LTD Required: Accounts & Admin Executives fresh/Exp. (0-2yrs) Salary 20K Qly : BCom Computer, MBA, MCom, Mail Id: dhuryafx@gmail.com Ph: 7416493174 [H-193217]

FACULTY TEACHERS

- Integral Group of Schools requires Principals,Vice - Principals, Coordinators, KG to Grade X all subject teachers and Accountants. Walk-in interviews on 26th, 27th, 28th, 30th October and 2nd Nov. Send your resume with latest photograph to Ph: 75699 58132, hr@integralfoundationschool.com. [HA-12436]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రార్థనలతో మానసిక ప్రశాంతత



ప్రార్థనల్లో స్థానికులతో ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: ప్రార్థనలు మానసిక ప్రశాంతత కలిగిస్తాయని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన కార్వాన్ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా టపచాబుత్ర, కుల్సుంపుర తదితర ప్రాంతాల్లో పర్యటించి ఇంటింటికీ తిరిగి స్థానికులను కలుసుకున్నారు. స్థానికుల ద్వారా తన దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నానని ఆయన అన్నారు. ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చొరవతో కార్వాన్ నియోజకవర్గంలో ఆధునిక డ్రైనేజీ లైన్‌లు వేయడానికి సుమారు రూ.300 కోట్లు మంజూరయ్యాయని ఆయన అన్నారు. అనంతరం ఆయన టపచాబుత్ర గంజేషాహీదీన్ మసీద్‌లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్‌తో పాటు మజీద్ నిర్వాహన కమిటీ సభ్యులు తదితరులున్నారు.

క్లుప్తంగా...

ప్రభుత్వ ఉద్యోగులకు దసరా కానుకగా డీఏ



సాక్షి, అమరావతి: దసరా పండుగ సందర్భంగా ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చిన ప్రకారం దసరా పండుగ ముందు ఒక డీఏను శనివారం విడుదల చేయనుంది. ఈ మేరకు డీఏ 3.64 శాతం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ డీఏను 2022 జూలై ఒకటో తేదీ నుంచి ఇస్తారు. ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

మేమొస్తే తొలి కేసు.. ఇంగ్లిష్ మీడియంపైనే

సర్కారు స్కూళ్లలో టోఫెల్, ఐబీ విధానంపైనా కేసులు పెడతాం: పవన్



సాక్షి, అమరావతి: ప్రభుత్వ స్కూళ్లలో పేద పిల్లలకు ఇంగ్లిష్ మీడియం చదువులను అడ్డుకుంటూ న్యాయస్థానాలను ఆశ్రయించిన పెత్తందారులు ఎదురుదెబ్బలు తగలడం, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెల్లుబుకడంతో గత్యంతరం లేక వెనక్కి తగ్గారు. సర్కారు స్కూళ్లను అన్ని సదుపాయాలతో తీర్చిదిద్ది కార్పొరేట్‌కు దీటుగా మార్చడాన్ని చంద్రబాబు – రామోజీ ద్వయం మొదటి నుంచీ అడ్డుకుంటుండగా తాజాగా వారి పార్ట్‌నర్ పేద పిల్లల పై తన అక్కసును చాటుకున్నారు. ఎన్నికల అనంతరం జనసేన – టీడీపీ ప్రభుత్వం అధి కారంలోకి రాగానే తాము పెట్టే మొదటి కేసు ఇంగ్లిష్ మీడియం విద్య, ప్రభుత్వ పాఠశాలల్లో టోఫెల్ శిక్షణ, ఐబీ విధానంపైనే అని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ప్రకటించారు. ఇంగ్లిష్ నేర్చుకుంటే కానీ ఎదగలేమంటూ ఈ ప్రభుత్వం ఓ తప్పుడు భావనను సృష్టిస్తోందని, అవగాహన లేమితో చేస్తున్నారో? లేక ఇందులో స్కామ్ ఉందో తెలియడం లేదని వ్యాఖ్యానించారు. 'ఈ స్కామ్ చేసిన అందరినీ జైలుకు పంపించాలి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై మేం వేసే మొదటి కేసు ఇదే అవుద్ది. వీటిలో కచ్చితంగా స్కామ్ జరుగుతోందనే బలమైన అనుమానాలున్నాయి. మంత్రి బొత్స సత్యనారాయణ మాపై వ్యంగ్యంగా మాట్లాడటం కాకుండా మేం చెప్పిన దాంట్లో సదుద్దేశాన్ని చూడాలి' అని పేర్కొన్నారు. శుక్రవారం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో నాదెండ్ల మనోహర్‌తో కలసి పార్టీ నేతలతో, మీడియాతో సమావేశాల్లో పవన్ మాట్లాడారు.

ఆసియా క్రీడల్లో సత్తా చాటారు

పతకాల విజేతలకు సీఎం జగన్ అభినందనలు

- క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని భరోసా
- బకాయిలతో కలిపి రూ.4.29 కోట్ల ప్రోత్సాహకాలు విడుదల
- క్యాంపు కార్యాలయంలో సీఎంను కలిసిన కోనేరు హంపి, జ్యోతి, అనూష



సీఎం వైఎస్ జగన్‌తో క్రీడాకారిణులు జ్యోతి యర్రాజీ, హంపి, అనూష. చిత్రంలో మంత్రి రోజా తదితరులు

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించి పతకాలు సాధించేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల చైనాలోని హాంగ్జౌ నగరంలో జరిగిన 19వ ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన కోనేరు హంపి (చెస్), జ్యోతి యర్రాజీ (అథ్లెట్), బి.అనూష (క్రికెట్) శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. ప్రపంచ క్రీడా వేదికలపై తెలుగువారి ఖ్యాతిని నిలబెడుతూ రాష్ట్రానికి, దేశానికి గుర్తింపు తెచ్చారని సీఎం జగన్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు తాము గెలుచుకున్న పతకాలను సీఎంకు చూపించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించేలా క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని సీఎం భరోసా ఇచ్చారు.

ఏపీకి 11 పతకాలు..

ఆసియా క్రీడల్లో మన దేశం తొలిసారిగా 107 పతకాలను సాధించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 13 మంది క్రీడాకారులు దేశం తరపున వివిధ క్రీడాంశాల్లో ప్రాతినిధ్యం వహించారు. వీరిలో ఎనిమిది మంది క్రీడాకారులు 11 పతకాలను (5 గోల్డ్, 6 సిల్వర్) సాధించారు. రాష్ట్ర స్పోర్ట్స్ పాలసీ ప్రకారం ఆసియా క్రీడల్లో పతకాల విజేతలకు ప్రభుత్వం రూ.2.70 కోట్ల నగదు ప్రోత్సాహకాలను విడుదల చేసింది. వీటితో పాటు గతంలోని ప్రోత్సాహక బకాయిలతో కలిపి మొత్తం రూ.4.29 కోట్లు క్రీడాకారుల ఖాతాల్లో జమ చేయడం గమనార్హం. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడా శాఖల మంత్రి ఆర్కే రోజా, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఎండీ హెచ్.ఎం. ధ్యానచంద్ర, శాప్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆసియా క్రీడల్లో విజేతలకు నగదు ప్రోత్సాహకాలు ఇలా..

పేరు	క్రీడ	నగదు ప్రోత్సాహకం
మైనేని సాకేత్ సాయి(విశాఖపట్నం)	టెన్నిస్‌లో సిల్వర్ మెడల్	రూ. 20 లక్షలు
వెన్నం జ్యోతి సురేఖ (ఎన్టీఆర్ జిల్లా)	ఆర్చరీలో 3 గోల్డ్ మెడల్స్	రూ. 90 లక్షలు
కిడాంబి శ్రీకాంత్ (గుంటూరు)	బాడ్మింటన్‌లో సిల్వర్ మెడల్	రూ. 20 లక్షలు
ఆర్. సాత్విక్ సాయిరాజ్ (రాజమహేంద్రవరం)	బాడ్మింటన్‌లో గోల్డ్, సిల్వర్ మెడల్	రూ. 50 లక్షలు
యర్రాజీ జ్యోతి (విశాఖపట్నం)	అథ్లెటిక్స్‌లో సిల్వర్ మెడల్	రూ. 20 లక్షలు
బొమ్మదేవర ధీరజ్	ఆర్చరీలో సిల్వర్ మెడల్	రూ. 20 లక్షలు
కోనేరు హంపి (ఎన్టీఆర్ జిల్లా)	చెస్‌లో సిల్వర్ మెడల్	రూ. 20 లక్షలు
బి.అనూష (అనంతపురం)	క్రికెట్‌లో గోల్డ్ మెడల్	రూ. 30 లక్షలు

పుష్పక విమానంలో పురుషోత్తముడు



పుష్పక విమానంలో విహరిస్తున్న స్వామివారు

తిరుమల: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం 4 గంటలకు గోవర్ధనగిరిధారి అయిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణుని అలంకారంలో శ్రీమలయప్పస్వామి వారు పుష్పక విమానంలో భక్తులకు అభయమిచ్చారు. ఉదయం శ్రీరామచంద్రుని రూపంలో మలయప్ప స్వామి తన భక్తశిఖామణి హనుమంతుని వాహనంగా మలుచుకుని ఊరేగుతూ దర్శనమిచ్చారు. ధనుర్బాణాలు చేతపట్టిన శ్రీరామచంద్రుడిని ఆంజనేయుడు తన భుజంపై ఉంచుకుని ఆలయ పురవీధుల్లో అశేష భక్త జనులకు కనువిందు చేశారు. రాత్రి గజ వాహనంపై శ్రీనివాసుడు ఊరేగుతూ భక్తులకు సాక్షాత్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి పాల్గొన్నారు. కాగా, గురువారం రాత్రి శ్రీవారి గరుడ వాహన సేవ వైభవంగా నిర్వహించామని, లక్షలాది మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి తెలిపారు.



దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం వైఎస్ జగన్

సాక్షి ప్రతినిధి, విజయవాడ: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో అత్యంత ప్రాశస్త్యమైన మూలా నక్షత్రం సందర్భంగా శుక్రవారం సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మకు రాష్ట్ర ప్రజల తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమ సమర్పించారు. మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆహ్లాదకర వాతావరణం మధ్య క్యాంప్ కార్యాలయం నుంచి ఇంద్రకీలాద్రి చేరుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఆలయం వద్ద వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు సాదర స్వాగతం పలికారు. ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద్‌శర్మ పరివేష్టితం నిర్వహించారు. పరివేష్టితం ధారణతో అమ్మ వారి పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమలను ముఖ్యమంత్రి తలపై పెట్టుకుని మంగళవాయిద్యాలు, వేద మంత్రాల మధ్య ఆలయంలోకి ప్రవేశించారు. అంతరాలయంలో శ్రీసరస్వతీ దేవిగా దర్శనమిస్తున్న అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వైదిక కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు లింగంభట్ల దుర్గాప్రసాద్, ఇతర అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు సీఎం వైఎస్ జగన్‌ను వేద మంత్రాలతో ఆశీర్వదించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు.

1,896 వీఏహెచ్ఏ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

ఉత్తర్వులిచ్చిన స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది

- పశుసంవర్ధక శాఖ ద్వారా భర్తీకి చర్యలు
- నవంబర్ మొదటి వారంలో నోటిఫికేషన్

సాక్షి, అమరావతి: వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 1896 గ్రామ పశుసంవర్ధక సహాయకుల(వీఏహెచ్ఏ) పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. ఈ మేరకు భర్తీకి అనుమతినిస్తూ ఆ శాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. సచివాలయాలకు అనుబంధంగా గ్రామ స్థాయిలో 10,778 వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తొలుత స్థానికంగా ఉండే పశుసంపద ఆధారంగా 9,844 వీఏహెచ్ఏలు అవసరమని గుర్తించి ఆ మేరకు నోటిఫికేషన్ ఇచ్చారు. రెండు విడతల్లో 4,643 ఆర్బీకేల్లో వీహెచ్ఏలను నియమించారు. కాగా, రేషనలైజేషన్ ద్వారా ఒకే గ్రామంలో 2, 3 ఆర్బీకేలున్న చోట గ్రామాన్ని యూనిట్‌గా వీఏహెచ్ఏలను నియమించి, అదనంగా ఉన్న వీహెచ్ఏలను వీహెచ్ఏలు లేని ఆర్బీకేలకు సర్దుబాటు చేశారు. వెటర్నరీ డిస్పెన్సరీలు, ఆస్పత్రులున్న గ్రామాల్లోని ఆర్బీకేల్లో వీఏహెచ్ఎలను కూడా ఇతర ఆర్బీకేలకు సర్దుబాటు చేశారు. ఆ విధంగా 1,395 గ్రామాల్లో వెటర్నరీ డిస్పెన్సరీలు, 1,218 గ్రామాల్లో రూరల్ లైవ్ స్టాక్ యూనిట్స్ ఉండగా, ఆ మేరకు సిబ్బందిని సర్దుబాటు చేశారు. తద్వారా 6,539 ఆర్బీకేల పరిధిలో వీఏహెచ్ఏలు అవసరమవుతారని గుర్తించారు. వాటిలో ఇప్పటికే 4,643 ఆర్బీకేల్లో వీఏహెచ్ఏలు పనిచేస్తున్నందున.. మిగిలిన 1896 ఆర్బీకేల పరిధిలో ఖాళీగా ఉన్న వీఏహెచ్ఏలను నియమించాలని గుర్తించారు. ఈ పోస్టుల భర్తీకి అనుమతి కోరుతూ పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ రెడ్నం అమరేంద్రకుమార్ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణను లేఖ రాశారు. ఈ మేరకు అనుమతినిస్తూ స్పెషల్ సీఎస్ ఉత్తర్వులిచ్చారు. 1896 పోస్టుల భర్తీ ద్వారా 2030 ఆర్బీకేల్లో పశువైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయి. కాగా పశుసంవర్ధక శాఖ ద్వారా ఈ పోస్టుల భర్తీ కోసం నవంబర్ మొదటి వారంలో నోటిఫికేషన్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ అమరేంద్రకుమార్ సాక్షికి తెలిపారు.

నేడు నలుగురు న్యాయవాదులు న్యాయమూర్తులుగా ప్రమాణం

- ప్రమాణం చేయించనున్న గవర్నర్ అబ్దుల్ నజీర్
- హాజరుకానున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి, అమరావతి: హైకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైన నలుగురు న్యాయవాదులు నూనేపల్లి హరినాథ్, మండవ కిరణ్మయి, జగడం సుమతి, న్యాపతి విజయ్ శనివారం ప్రమాణం చేయనున్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ వీరి చేత ప్రమాణం చేయించనున్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొంటారు. హైకోర్టు న్యాయమూర్తులు, మంత్రులు, న్యాయవాదులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. హరినాథ్, కిరణ్మయి, సుమతి, విజయ్‌ను హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా నియమిస్తూ రాష్ట్రపతి ఈ నెల 18న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

చార్మినార్ / అబిడ్స్ / మెహిదీపట్నం జోన్ వార్తలు

'గోషామహల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా'



బేగంబజార్‌లో ప్రచారం నిర్వహిస్తున్న సునితారావు ముదిరాజ్, బజ్జుగోప్

అబిడ్స్: అందరి సహకారంతో గోషామహల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాననని ఆ పార్టీ అభ్యర్థి సునితారావు ముదిరాజ్ పేర్కొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బజ్జుగోప్‌తో కలిసి బేగంబజార్ ప్రాంతంలో ఆమె ప్రచారం నిర్వహించారు. అనంతరం సునితారావు ముదిరాజ్ మాట్లాడుతూ..బీఆర్ఎస్, బీజేపీలు ఏకమై ప్రజలను నట్టేట ముంచ్చాయన్నారు. కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్‌లు ప్రజల పాలిట శాపంగా మారాయన్నారు. మహిళలంతా, నిరుద్యోగులంతా, స్థానిక బస్తీలు, మురికివాడల ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ముందున్నాయన్నారు.

పురస్కారాల ప్రదానం



పురస్కారాల ప్రదానోత్సవ దృశ్యం

నాంపల్లి: ప్రముఖ సాహితీవేత్త, హైదరాబాద్ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు ఆచార్య జీవీఎస్ సాహితీ పురస్కారం, కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఆచార్య కాత్యాయనీ విద్మహేకు సుశీలా సుబ్రహ్మణ్యం సారస్వత పురస్కారాన్ని ప్రదానం చేశారు. శుక్రవారం రాత్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో ధ్రువం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్కార సభను నిర్వహించారు. వెంకట్ చంగవల్లి అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి హాజరై పురస్కారాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాణీ భండారం, డాక్టర్ జె.చెన్నయ్య, డాక్టర్ గంగిశెట్టి లక్ష్మీనారాయణ, ధ్రువం ఫౌండేషన్ వ్యవస్థాపకులు సౌమ్య వారణాసి పాల్గొన్నారు. సభా ప్రారంభంలో వారణాసి శ్రీసౌమ్య బృందంచే గాత్ర కచేరి జరిగింది.

వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయాలు, మండపాల్లో అమ్మవారు రోజుకో రూపంలో భక్తులకు దర్శమిస్తున్నారు . మహిళలు సామూహిక కుంకుమార్చన పూజల్లో పాల్గొంటున్నారు. శుక్రవారం మధ్యాహ్నం పలు మండపాల వద్ద నిర్వాహకులు హోమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



పూజలు చేస్తున్న బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్ తదితరులు







సరస్వతి దేవిగా అమ్మవారు



అమ్మవారికి పూజలు చేస్తున్న నిర్వాహకులు



కార్వాన్ ధార్మిక్ ఉత్సవ సమితి మండపం వద్ద బీఆర్ఎస్ నాయకులు జీవన్‌సింగ్, భాస్కర్ తదితరులు



దబీర్‌పురాలోని జై నవ దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



ఇమాంపుర ఎన్‌బీఎస్‌లో జై మాతాది గ్రూప్ ఆధ్వర్యంలో..

ఘనంగా బతుకమ్మ వేడుకలు

గన్‌ఫౌండ్రీ: టీఎస్టీఓస్ పాఠశాల విద్యాశాఖ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం గన్‌ఫౌండ్రీలోని డీఈఓ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల విద్యాశాఖ విభాగం నగర అధ్యక్షుడు కేఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక

సుల్తాన్‌బజార్: బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ ప్రజల సంస్కృతిలో భాగమని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కె.శశిశ్రీ అన్నారు. సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. డాక్టర్ అనితరెడ్డి, డాక్టర్ శీలా, డాక్టర్ మంజులారెడ్డి, కల్పన, లలిత, సుజాత, లక్ష్మి పాల్గొన్నారు.

వాసవీ కళాశాలలో బతుక్మ సంబరాలు

లంగర్‌హౌస్: లంగర్‌హౌస్ ఇబ్రహీంబాగ్‌లోని వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేశారు. ఉపాధ్యాయులతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. మరోవైపు దాండియాతో దుమ్ములేపారు.



డీఈఓ కార్యాలయ ఆవరణలో..



వాసవీ కళాశాలలో ..

జేఎన్‌ఎఫ్‌ఏయూలో ఆయుధ పూజ



పూజల్లో పాల్గొన్న వీసీ ప్రొఫెసర్ కవిత దరియా నిరావు, కొడాలి సుందర్‌కుమార్ తదితరులు

విజయనగర్‌కాలనీ: మాసబ్‌ట్యాంక్ జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీలో శుక్రవారం దసరా పండుగను పురస్కరించుకుని ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి చెందిన ప్రభుత్వ వాహనాలకు పూజలు నిర్వహించారు. యూనివర్సిటీలో దుర్గామాత పూజల్లో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్.కవిత దరియానిరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కొడాలి సుందర్‌కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అలంగిరి రేణుకా, ఫైనార్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ టి.గంగాధర్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఏక్తా పార్టీ కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నర్సింగ్‌రావు



నర్సింగ్ రావును సన్మానిస్తున్న బోనాల శ్రీనివాస్

అఫ్జల్‌గంజ్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కార్వాన్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నర్సింగ్ రావును ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్ ప్రకటించారు. శుక్రవారం మహారాజ్ గంజ్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బోనాల శ్రీనివాస్‌ను నర్సింగ్‌రావు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నర్సింగ్‌రావు మాట్లాడుతూ..తనపై నమ్మకంతో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్వాన్ నుంచి భారీ మెజారిటీలో గెలిచితీరుతానని ధీమా వ్యక్తం చేశారు. కావాలి డానియల్, వెంకటేశ్వర్లు, గోనె సంచుల కృష్ణ, రాకేష్, రాహుల్, రాయికోడ్ కిషన్, నాగేష్, నవీన్, వాసు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



కాంగ్రెస్ నాయకులతో కురాకుల కృష్ణ తదితరులు

గోల్కొండ: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ నాయకుడు కురాకుల కృష్ణ అన్నారు. శుక్రవారం కార్వాన్‌లో కాంగ్రెస్ నాయకుల సమావేశంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు తాము కాంగ్రెస్ నాయకులమంటూ ప్రకటనలు ఇస్తున్నారని అయితే వీరిలో చాలా మందిని ప్రజలు గుర్తుపట్టరని ఆయన అన్నారు. కార్వాన్ నియోజకవర్గం టికెట్ కోసం ఎందరో దరఖాస్తు చేసుకున్నారని దరఖాస్తుతో పాటు దరఖాస్తు రుసుమును కూడా చెల్లించారని టికెట్ రాని వారు కొందరు ఆ డబ్బులు వాపసు ఇవ్వమని కోరడం వారి అవివేకానికి నిదర్శనమని ఆయన అన్నారు. రాంకుమార్, ప్రేమ్‌కిషోర్, కిషన్, హబీబ్, గోవర్ధన్‌రెడ్డి, రఘుపాల్‌రెడ్డి, చంటిబాబు, చంద్రోఖర్ తదితరులున్నారు.

గోషామహల్ కాంగ్రెస్ అభ్యర్థిని మార్చే వరకు ఆందోళన



సుధీర్ కుమార్ తివారి

అబిడ్స్: గోషామహల్ కాంగ్రెస్ అభ్యర్థిని మార్చే వరకు ఆందోళన చేపడతామని గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకులు సుధీర్‌కుమార్ తివారి (గుల్లుమహారాజ్) పేర్కొన్నారు. 30 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్‌గా ఉన్న తమకు కాదని ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన సునితారావుకు టికెట్ ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ధూల్‌పేటలోని తన కార్యాలయంలో సుధీర్‌కుమార్ తివారి మాట్లాడుతూ.. స్థానికులలో ఎవరికి టికెట్ ఇచ్చినా అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్నారు. తాను 30 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీలో ఉంటే కనీసం తనకు టికెట్ ఇవ్వకుండా ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఎలా ఇస్తారని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ నేతల పర్యటన



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్‌గౌడ్ తదితరులు

అబిడ్స్: గోషామహల్ నియోజకవర్గం జాంబాగ్ డివిజన్‌లోని హిందీనగర్ భారదరి, కలకత్తా స్వీట్ హౌస్ లైన్ తదితర బస్తీల్లో గోషామహల్ బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజ్, కచ్చామోరీ, స్ట్రీట్ లైట్స్ సమస్య ఉందని ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గతంలో గోషామహల్ నియోజకవర్గంలో కిన్ని కోట్ల అభివృద్ధి పనులు చేయించినట్లు గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుడు జి.నందుకుమార్, ఉద్యమ నేత వినోద్‌యాదవ్ అశోక్ ముదిరాజ్, విజయ్‌ముదిరాజ్, మనిక్ లత, వాసు, నరేష్‌గౌడ్, శ్రీనివాస్, కిషన్ ముదిరాజ్ పాల్గొన్నారు.